క్లుప్తంగా

గడువులోగా పూర్తి చేయండి

పెడన: పెడన నియోజకవర్గంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యమాన్ని గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం పెడన వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల, పట్టణ సమన్వయకర్తలతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

మసీదుకు శంకుస్థాపన

పల్లోటి స్కూల్ సమీపంలోని జగనన్న కాలనీ వద్ద నూతనంగా నిర్మించనున్న మసీద్ ఏ ఉమర్ షారూఖ్ (మసీద్ నిర్మాణం)కు మంత్రి జోగి రమేష్ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణి, వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, ఫ్లోర్‌లీడర్ కటకం ప్రసాద్ పాల్గొన్నారు.

పదవుల్లోనూ సామాజిక న్యాయం పాటించిన జగన్

చల్లపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా నామినేటెడ్ పదవుల్లోనూ ఎస్సీలకు, బీసీలకు ప్రాధాన్యత లభించేలా సామాజిక న్యాయం పాటించారని ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మేరుగు ఝాన్సీలక్ష్మి అన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాదెళ్లవారిపాలెంలో నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్‌బాబు, మంగళాపురంలో సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, చింతలమడ, పుచ్చగడ్డ, రామానగరంలో లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, నిమ్మగడ్డలో పురిటిగడ్డ సర్పంచ్ మాతంగి రమ్య, కొత్తమాజేరులో సర్పంచ్ కోలవల్లి లక్ష్మి, చల్లపల్లిలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వామివారి సేవలో ప్రముఖులు

మోపిదేవి: స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని సీఆర్‌డీఏ అమరావతి స్పెషల్ డెప్యూటీ కమిషనర్ పి. సాయిబాబు, హిందీ సలహా బోర్డు సభ్యులు, హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం ఏవీఎస్ మురళీకృష్ణ దంపతులు విడివిడిగా శుక్రవారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన వారు నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బుద్ధు సతీష్‌శర్మ, మూర్తి స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు బహుమతి అందజేత

అవనిగడ్డ: దివిసీమ భీంజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 567 మార్కులు సాధించిన విద్యార్థిని ఆరిగ ప్రవల్లికకు రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని విద్యార్థిని తండ్రి బుజ్జిబాబుకు అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా శాంతి కల్యాణం

బంటుమిల్లి: ఆముదాలపల్లి పంచాయతీ శివారు మద్దేటిపల్లి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి వారి మందిరంలో శుక్రవారం స్వామి వారి వార్షిక శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. వీరుభొట్ల వెంకట్రామయ్య శాస్త్రి, సుశీల దంపతుల పర్యవేక్షణలో పలువురు దంపతుల దీక్ష ధారణలతో స్వామి వారి కల్యాణం జరిగింది.

స్వచ్ఛ చల్లపల్లికి రూ.లక్ష విరాళం

చల్లపల్లి: గ్రామ అభివృద్ధికి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి రామ్మోహనరావు రూ.లక్ష విరాళం అందించారు. శుక్రవారం స్థానిక కమ్యూనిస్టు బజారులో ఈ మేరకు విరాళం చెక్‌ను స్వచ్ఛ సుందర చల్లపల్లి పెద్దలు, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రామారావుకు అందజేశారు.

నివేశన స్థల పట్టాల పంపిణీ

మచిలీపట్నంటౌన్: రెండో డివిజన్ మాచవరం డొంకరోడ్డులో సంవత్సరాలుగా గృహాలు నిర్మించుకుని ఉంటున్న 22 మంది లబ్ధిదారులకు శుక్రవారం నివేశన స్థలాల పట్టాలను వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అందజేశారు. కార్పొరేటర్ పరింకాయల విజయ్, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ గూడవల్లి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని ప్రవల్లికకు సన్మానం

కోడూరు: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు అర్హత సాధించడంతో పాటు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన కోడూరుకు చెందిన బత్తుల ప్రవల్లికను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శుక్రవారం ఘనంగా సత్కరించారు. తొమ్మిదో వార్డు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యేతోపాటు వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావు, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యానారాయణ, సర్పంచి వెన్నా షైనీ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

పెదకళ్లేపల్లి(మోపిదేవి): పెదకళ్లేపల్లికి చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్ నాయుడు శుక్రవారం అందజేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ గండు దుర్గారావు, తోట కృష్ణాంజనేయులు, కొండేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు పూజలు

చల్లపల్లి: కేరళ రాష్ట్ర సంవత్సరాది విష్ణు పర్వదినం సందర్భంగా శబరిమల రీతిలో స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రంలో విష్ణు పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు అన్నవరపు పాండురంగారావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు భాను నంబూద్రి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

అందరివాడు అంబేడ్కర్

- మంత్రి జోగి రమేష్
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- జైభీమ్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన
- పలుచోట్ల అన్న సమారాధనలు



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మంత్రి జోగి రమేష్ తదితరులు


పెడన జైభీమ్ ఆధ్వర్యంలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న మంత్రి జోగి రమేష్


మోపిదేవిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ మేరీరాణి


అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు

పెడన: భారతదేశ సమగ్ర సామాజిక స్వరూపాన్ని అర్థం చేసుకుని రాజ్యాంగ రచన చేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో, మున్సిపల్ పార్కులో, మున్సిపల్ కార్యాలయంలో, తోటమూలలో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు మంత్రి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఇప్పటికీ కూడా భారతదేశం వైపు చూస్తున్నాయంటే అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనేనని చెప్పారు. కార్యక్రమంలో జోగి రాజీవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్న రాణి, వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, ఫ్లోర్‌లీడర్ కటకం ప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

- అంబేడ్కర్ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి జోగి రమేష్ తోటమూల సెంటర్‌లోని అంబేడ్కర్, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- జై భీమ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనను మంత్రి జోగి రమేష్ చేతులమీదుగా ప్రారంభించారు. నాలుగు వేల మందికి అన్నసమారాధన చేశారు. సంఘ నాయకులు గుల్లంకి మాధవ, కమ్మగంటి బాబు నాయకులు, జైభీమ్ సభ్యులు పాల్గొన్నారు.
- పెడన ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, ఈఓపీఆర్డీ జయరాము నివాళులర్పించారు. పెనుమల్లి సచివాలయంలో సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు గరికిపాటి వెంకట రామానాయుడు, కొంకేపూడిలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు దావు భైరవలింగం, పలు సచివాలయాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

మోపిదేవి మండలంలో..

మోపిదేవి: మోపిదేవి దళితవాడలో సర్పంచ్ నందిగం మేరీరాణి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి కిరణ్ ఆర్థిక సహాయంతో చల్లపల్లి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. బొబ్బర్లంక దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి భారీ గజమాలవేసి నివాళులర్పించారు. నాగాయితిప్పలో సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, లింగం జగదీష్‌కుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొక్కిలిగడ్డలో సర్పంచ్, ఎంపీటీసీలు దిడ్ల జానకీరాంబాబు, దిడ్ల రాణి ఆధ్వర్యంలోనూ, చిరువోలు గ్రామంలో కిషోర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

నాగాయలంక: నాగాయలంక పార్కు సెంటర్‌లో ఏపీ స్టేట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ (చిన్నారి), జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భోగాది శేషగిరిరావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వీఆర్వోల సంఘం ఉపాధ్యక్షుడు టీజీఎస్ సాయిబాబు, డివిజన్ సంఘం కార్యదర్శి పెంజెర్ల కృపారావు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. గణపేశ్వరం ప్రధాన కూడలిలో అంబేడ్కర్ యూత్, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాగాయలంక ఎస్‌ఐ ఎం.సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు తానంకి పోతురాజు ఆధ్వర్యంలో మజ్జిగ, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. మండలంలోని పెదపాలెం, భావదేవరపల్లి, బర్రంకుల, టి.కొత్తపాలెం శివారు దేగలవారిపాలెం, మెరకపాలెం గ్రామాల ముఖ్య కూడళ్లలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయాలను జగన్ అమలు చేస్తున్నారు

అవనిగడ్డ: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటానికి, 8వ వార్డు, సీతాయిలంకలో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలన ద్వారా అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం బసవయ్య, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

చిలకలపూడి(మచిలీపట్నం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్‌ఆర్‌కే ప్రసాద్ అన్నారు. బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీలి ముసలయ్య, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీవీ వరదరాజులు, ఏపీపీ కమ్మగంటి చంద్రశేఖర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

- బంటుమిల్లి: జైభీమ్ దళిత సంఘం ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు, అభిమానులు బంటుమిల్లి, పెదతుమ్మిడి, జయపురం, అర్తమూరు, మణిమేశ్వరం, మల్లేశ్వరం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం. రాజబాబు, మాజీ సర్పంచ్ ఏ. శ్యాంసోన్, సుజ్ఞానం మహేష్ బ్రదర్స్, పలు గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, జైభీమ్ దళిత సంఘం సభ్యులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.


బంటుమిల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

కృత్తివెన్ను మండలంలో..

కృత్తివెన్ను: మండలంలోని పలు గ్రామాల్లో యువత జైభీమ్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు కేక్‌లు కట్‌చేసి పంచి పెట్టారు. జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, మండల కన్వీనర్ వెంకట్రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ భూపతిరాజు, వ్యవసాయ శాఖ మండల చైర్మన్ వి. బాబూరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

- పెడన: పెడన పట్టణ అంబేడ్కర్ కమిటీ ఆధ్వర్యంలో తూర్పు తెలుగుపాలెం, అంబేడ్కర్ కాలనీ, తోటమూల, గున్నాలపల్లి, దళితవాడల మీదుగా పెడన బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిటీ అధ్యక్షుడు, 9వ వార్డు కౌన్సిలర్ గరికిముక్కు చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్‌తో పాటు బాలకృష్ణ, వెంకటకృష్ణ, వీరాంజనేయులు, సురేష్ చరణ్ పాల్గొన్నారు.
- కోనేరుసెంటర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. తాళ్లపాలెం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్పీ పి. జాషువాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ ఎస్. వెంకట రామాంజనేయులు, బందరు డీఎస్పీ మాసూంబాషా, తాళ్లపాలెం సర్పంచ్ మదిర అశ్విని తదితరులు పాల్గొన్నారు.


తాళ్లపాలెంలో మాట్లాడుతున్న పేర్ని కిట్టు. చిత్రంలో ఎస్పీ జాషువా


గూడూరు నగరంపేటలో నివాళులర్పిస్తున్న మంత్రి జోగి రమేష్, నాయకులు

గూడూరు మండలంలో..

- గూడూరు: గూడూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గూడూరు నగరంపేట, నారికేడాలపాలెంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మల్లవోలు, తరకటూరు, రాయవరం, తుమ్మలపాలెం, కప్పలదొడ్డి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

అంబేడ్కర్ జీవితం.. యువతకు ఆదర్శం

కోడూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. విశ్వనాథపల్లి, కోడూరు గ్రామాల్లో అంబేడ్కర్, జై భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు. తొమ్మిదో వార్డులోని అంబేడ్కర్ భవనానికి విద్యుత్ ఏర్పాటుకు కోడూరు ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయుడు కాశీభొట్ల నాగభూషణం రూ. ఐదు వేల నగదును యూత్ సభ్యులకు అందించారు. రైతు విభాగం రీజినల్ కన్వీనర్ కడవకొల్లు నరసింహారావు, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం బసవయ్య, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, సర్పంచులు, నాయకులు, వివిధ రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

వాడవాడలా నివాళి..

మండలంలోని 13 పంచాయతీల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొమ్మిదో వార్డులో అంబేడ్కర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్ స్టేషన్‌తో పాటు సచివాలయాల వద్ద అధికారులు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎంపీడీఓ పాండురంగారావు, తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా, ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.


కోడూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి

సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన అంబేడ్కర్

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్


బందరులో నివాళులర్పిస్తున్న మారుమూడి విక్టర్‌ప్రసాద్


బందరులో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ అపరాజితసింగ్, మేయర్ వెంకటేశ్వరమ్మ, పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: సమాజంలో అసమానతలను రూపుమాపి సమ సమాజం స్థాపించాలనే ధ్యేయంతో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి విక్టర్ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేడ్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దళిత సంఘాల నాయకులు దరిశే శ్రీరాం, మద్దెల పాండు తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అపరాజితసింగ్ నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశానికే కాకుండా ప్రపంచానికే అంబేడ్కర్ ఆదర్శప్రాయుడన్నారు. డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ కె. సరస్వతి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, దళిత జేఏసీ నాయకులు బందెల థామస్‌నోబుల్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో గ్యారేజీలో అంబేడ్కర్ చిత్రపటానికి డిపో మేనేజర్ టి. పెద్దిరాజు నివాళులర్పించారు. 13వ డివిజన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, డివిజన్ ఇన్‌చార్జ్ గాజుల భగవాన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 22వ డివిజన్ యానాదుల కాలనీలో కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ కన్వీనర్ భాస్కరరావు, చైతన్య తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 3వ డివిజన్ వలందపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జీ, 43వ డివిజన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ కౌన్సిలర్ చిటికిన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చీలి చక్రపాణి, ధనికొండ శ్రీనివాసరావు నివాళులర్పించారు. వైఎస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవీ మహంకాళిరావు, జిల్లా నాయకులు నివాళులర్పించారు. వర్రె గూడెంలోని అజ్మీర్‌బాబా సేవా సమాజం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి సమాజం వ్యవస్థాపకుడు సయ్యద్‌పీర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగనన్న పాలనలో ప్రతి గడపకూ సంక్షేమం

కోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. కోడూరు–1, చినగుడుమోటు, వి.కొత్తపాలెం, ఉల్లిపాలెం, సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

- నాగాయలంక: స్థానిక సచివాలయం–1 పరిధిలో 5,6,7 వార్డుల్లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్ మద్ది వెంకట నారాయణ (చిన్నారి), మండల పార్టీ కన్వీనర్ భోగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో నాయకులు 170 గృహాలకు తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎదురుమొండి ఎంపీటీసీ సభ్యుడు మోకా నాగప్రసాద్, నాగాయలంక, బర్రంకుల పీఏసీఎస్ అధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకట సాంబశివరావు, తోట సాయిబాబు, సచివాలయ కన్వీనర్లు అందే సుధాకర్, కొక్కిలిగడ్డ వీరరాఘవయ్య, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- మచిలీపట్నంటౌన్: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం నిర్వహించారు. 23వ డివిజన్‌లో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, 43వ డివిజన్‌లో కార్పొరేటర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ కౌన్సిలర్ చిటికిన నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ తరకటూరి సీతారామయ్య పాల్గొన్నారు. 28వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జి షేక్ సలార్‌దాదా, కార్పొరేటర్ షేక్ షాహెదా, డివిజన్ ఇన్‌చార్జి మహమ్మద్ సాహెబ్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ మన్నే శారదా, డివిజన్ ఇన్‌చార్జి మన్నే శేషారావు ఇంటింటికి వెళ్లి కార్యక్రమ వివరాలను ప్రజలకు తెలిపారు. 46వ డివిజన్‌లో కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, కన్వీనర్లు సత్తెనపల్లి శ్రీనివాసరావు తదితరులు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. పలు డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో డెప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత థామస్ నోబుల్, లంకా సూరిబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్లు శీలం బాబ్జీ, గూడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు గ్రామసభ ఆమోదం

మోపిదేవి: గ్రామ అభివృద్ధి ప్రతిపాదనలకు మండలంలోని అన్ని పంచాయతీల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. అన్ని పంచాయతీల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు జరిగాయి. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, కొత్త పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. వెంకటాపురంలో జగనన్న లే అవుట్ మెరక చేసేందుకు సమీపంలోని చాకిరేవు చెరువును ఎండగట్టాలని తీర్మానించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద అమృత్ సరోవర్ అభివృద్ధి కింద అన్నవరంలోని చెరువును ఎంపిక చేశారు. పెదప్రోలులోని కప్తానుపాలెంలో జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్ సిద్ధం చేశామన్నారు. మిషన్ వాత్సల్య పథకం కింద లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు మాధవేంద్రరావు, త్రిపుర సుందరి, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి

అవనిగడ్డ: అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ఆవశ్యకతను అగ్నిమాపక అధికారి ప్రసాద్ వివరించారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా పాల్గొన్నారు.

- బంటుమిల్లి: స్థానిక అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలను ఫైర్ ఆఫీసరు జి. వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ప్రమాదాల నివారణకు సిబ్బంది వినియోగించే వస్తువుల ద్వారా ప్రదర్శన నిర్వహించి ఆకట్టుకున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అవనిగడ్డ: గుడివాకవారిపాలెంకు చెందిన గవిని నాగయ్యకు రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అందజేశారు. స్థానిక శాసన సభ్యుని కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గుండె శస్త్రచికిత్స చేయించుకున్న నాగయ్యకు ఈ చెక్కును అందించారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా పాల్గొన్నారు.

వలందపాలెంలో ఇఫ్తార్ విందు

మచిలీపట్నంటౌన్: వలందపాలెంలోని జామియా మసీదులో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి గంజి, అల్పాహారం తీసుకున్నారు. అనంతరం మసీదు కమిటీ ప్రతినిధులు పేర్ని కిట్టు, మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జీని సత్కరించారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసాలు పాటిస్తూ సర్వమానవాళి ఆనందోత్సాహాలతో గడపాలని కోరుకుంటారన్నారు.

గూడూరు: గూడూరు సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు బత్తిన నాగ త్రినాథ్ ఆధ్వర్యంలో చిన్న మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మతగురువు అయూబ్ రజా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ సర్పంచి పోతన రామోజీ, గూడూరు పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు కొండా, ముస్లింలు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న పేర్ని కిట్టు

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

మోపిదేవి: మోపిదేవి పంచాయతీ కార్యాలయంలో 10 మంది పారిశుద్ధ్య కార్మికులను విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మాతంగి ప్రసాద్, నందిగం ఆంజనేయప్రసాద్ ఆర్థిక సౌజన్యంతో శుక్రవారం నూతన వస్త్రాలతో సన్మానించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించామని వారు తెలిపారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, తహసీల్దార్ కె. నవీన్‌కుమార్, ఎస్‌ఐ పద్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నందిగం అభిషేకరావు, కామిశెట్టి వెంకట సురేష్‌బాబు, కేసగాని రాంబాబు, నందిగం శ్రీనివాసరావు, వీఆర్వో మూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.